

## ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి: ఓటర్‌దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.హైమావతి అవార్డు అందుకున్నారు. దుబ్బాక శాసనసభ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారిగా పని చేసిన గరీమ అగ్రవాల్, బిఎల్‌ఏగా పుష్ప లతలు అవార్డులను అందుకున్నారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ హైమావతి



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## సూర్యదేవునికి సామూహిక నమస్కారాలు

సిద్దిపేట రూరల్,జనవరి 25, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు రూబీ నెక్లెస్ రోడ్డులో వ్యాసమహర్షి యోగ సొసైటీ,జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూక్ష్మయోగ అనంతరం సూర్యుణ్ణి స్తుతిస్తూ లయబద్ధంగా సూర్యనమస్కారాలు సామూహికంగా నిర్వ హించారు. అనంతరం ప్రముఖ వైద్యుల్ ప్రణీత్ మాట్లాడుతూ యోగా అంతర్గత,బహిర్గత కాలుష్యాలను దూరం చేస్తుందన్నారు. యోగాను జీవితంలో భాగంగా చేసుకున్న వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సాయి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్, ఎస్‌టియు,టిపియుఎస్ ప్రతినిధులతో పాటు అంజయ్య, విక్రంరెడ్డి, శ్రీధర్, పట్నం భూపాల్, శ్రీనాకర్‌రెడ్డి, డాక్టర్ మాంకాల నవీన్‌కుమార్,అంజయ్య, బసవరాజుకుమార్, పల్లె సురేష్, స్వామి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


సామూహిక నమస్కారాలు చేస్తున్న దృశ్యం



నారాయణఖేడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

## ఓటు హక్కు వజ్రాయుధం

..సబ్ కలెక్టర్ ఉమా హారతి

నారాయణఖేడ్, జనవరి 25, ప్రభాతవార్త: ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నారాయణఖేడ్ తాసిల్దార్ మైదానం నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మరియు ఉత్తమ ప్రతిభ కనబరచిన బిఎల్ఓలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అధికారుల చేత మరియు విద్యార్థులచే ఓటర్లు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆమె ప్రతిజ్ఞ చేయించారు. యువతకు ఓటు యొక్క విలువ వివరించారు. 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు అమలు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును నేటి యువత బాధ్యతగా కుల, మత, ప్రాంత, బాష, మద్యం డబ్బు రాగద్వేషాలకతీతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా వేగం, నారాయణఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలం, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ నారాయణఖేడ్ మున్సిపల్ ఆధికారులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు ప్రజలు పాల్గొనడం జరిగింది.


అర్బన్‌పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్యే సంజీవరెడ్డి.

## అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే..

నారాయణఖేడ్, జనవరి 25 ప్రభాతవార్త : నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులను సందర్శించిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య నారాయణాఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలు పరిశీలించారు. ఈ అర్బన్ పార్క్ పనులను పారదర్శకంగా, వేగంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## బిహెచ్ఇఎల్‌లో విద్యార్థులకు పోటీలు

రామచంద్రాపురం, జనవరి 25,ప్రభాతవార్త: జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆదివారం బిహెచ్ఈఎల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కర్మాగారాల శాఖ, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్-తెలంగాణ శాఖ సంయుక్తంగా భద్రత-ఆరోగ్యం, పర్యావరణం అంశాలపై విద్యార్థులకు చిత్రలేఖనం, గృహ భద్రత అంశంపై మహిళలకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ కె గౌరీ శంకర్, ఆయిల్ రిగ్స్, పల్వరైజర్స్, ఫ్యాక్టరీ మేనేజరర్ టి నందు, బిహెచ్ఇఎల్‌లో హెచ్‌సీఈపీలు పాల్గొని రోజు వారి జీవితంలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణపై అవగాహన కల్పించారు. ఆయా ప్రాంతాలకు చెందిన పాఠశాలల నుంచి 7వందల మంది విద్యార్థులు, 70 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు, మహిళలకు బహుమతులు అందచేశారు.

## ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు చెప్యాల మహిళలకు ఆహ్వానం

మిరుదొడ్డి, జనవరి 25,ప్రభాతవార్త : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవనోపాదుల మిషన్ ద్వారా మహిళా సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయాలనే సంకల్పంతో వివిధ రకాల జీవనోపాదులను పెంపొందించుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని తద్వారా లక్‌పతి దీదీలుగా ఎదగాలని ప్రభుత్వం ఆశించిన ప్రకారం మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామానికి చెందిన కుర్ర రేణుక స్వయం సహాయక సంఘం ద్వారా రుణం తీసుకున్నారు. తీసుకున్న రుణంతో చిన్న వ్యాపారం ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఆదాయభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న క్రమాన్ని ప్రభుత్వం గుర్తించి కుర్ర రేణుకను ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ సంబరాలలో పాల్గొనే అవకాశం లభించింది. ఈమేరకు ప్రభుత్వ సహకారంతో ఢిల్లీకి వెళ్లింది.

### శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త): మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్రంలో ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి నందికంటి నరసింహారావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారావు దంపతులకు దేవాలయ అర్చక సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంవారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారితో పాటు గజ్వేల్ అడిషనల్ జడ్జ మణివీర్, గజ్వేల్ ఏసిపి, రూరల్ సిఐ, గౌరారం ఎస్ఐ, ఆలయ ధర్మకర్త కొత్తపల్లి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


హైకోర్టు న్యాయమూర్తి నరసింహారావు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

..జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
..కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...
..శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి
..నారాయణఖేడ్ రైతు వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులు ప్రారంభం

నారాయణఖేడ్, జనవరి 25, ప్రభాతవార్త: మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు. ఈ మేళా రెండురోజులపాటు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసినఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయడమే ఈ మేళా ఉద్దేశమన్నారు.


మేళాలో కొనుగోలు చేస్తున్న కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్యే సంజీవరెడ్డి.

నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా సంఘాల ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా సేర్ప్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు సాగు చేయడం, బోటిక్ నిర్వహణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అయితే మార్కెటింగ్, ప్యాకింగ్, లేబెలింగ్‌పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పెరుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియోగించకుండా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి,డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డేకు సర్వం సిద్ధం

### జాతీయ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి

గుమ్మడిదల, జనవరి 25, ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం,మున్సిపాలిటీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో,గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రజా ప్రదేశాలు, కూడళ్లను జాతీయ జెండాలతో, పుష్ప అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమాలు రూపొందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవ నున్నాయి. రిపబ్లిక్ డే అనేది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన జాతీయ సెలవుదినం. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి, 26 జనవరి 1950 నుండి అమలులోకి తీసుకువచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ వేడుకలను నిర్వహిస్తారు. ఈ రోజున భారతదేశం ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపాంతరం చెందిందని దేశ ప్రజలు గర్వంగా గుర్తు చేసుకుంటారు. గుమ్మడిదల మున్సిపాలిటీ అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలను మరింత బలపరిచేలా ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సిద్దిపేట మున్సిపల్‌లో దారి మళ్లీస్తున్న బడ్జెట్

సిద్దిపేట అర్బన్,జనవరి 25, ప్రభాతవార్త :
సిద్దిపేట మున్సిపాలిటీలో నిధులు దారి మళ్లుతున్నాయని కౌన్సిలర్ రియాజ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) నాయకులు సాకి అనంద్, ఆలకుంట మహేందర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట మున్సిపాలిటీలో ఇష్టరీతిగా బడ్జెట్ కేటాయింపులు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో ఇప్పటికే ఫంక్షన్‌లు చేస్తున్నారని మున్సిపాలిటీ నుంచి రూ.10 లక్షల మిగులు బడ్జెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. పట్టణంలోని 12 వార్డులో వ్యవసాయ క్షేత్రానికి రోడ్లు వేసుకోవడం సరికాదన్నారు. కాలనీలో ప్రజలు రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతుంటే సొంత పొలానికి రోడ్లు వేయించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను పక్కన బెట్టి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. వ జనరల్ ఫండ్ 43వ వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయించాలన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

బీసీ,ఎస్టీ, ఎస్సీల అభివృద్ధికి ఆలోచన చేయడం లేదన్నారు. పట్టణంలో పాలక వర్గానికి అనుకూలంగా ఉన్న కొన్ని వార్డులకే నిధులు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అన్ని వార్డులకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి

### రామాయంపేట సిహెచ్‌సీ ఆకస్మిక తనిఖీలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


ఇన్ పేషంట్‌లతో మాట్లాడుతున్న కలెక్టర్

రామాయంపేట, జనవరి 25, ప్రభాతవార్త :
ఆసుపత్రిలోని వైద్యులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ( సిహెచ్ సీ) లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని, మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలోని పలు రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

### గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం

సిర్గాపూర్, జనవరి 25, ప్రభాతవార్త: మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల విద్యన భద్రత, సాధికారతకు సమాజం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బాలికల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నారాయణఖేడ్ డివిజన్ సబ్ కలెక్టరర్ ఉమా హారతి మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సమాన అవకాశాలు కల్పించాలని విద్య ఆరోగ్యం సాధికారణ లాంటి అంశాలను పేర్కొన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారరి లలితా కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో భాగంగ 30 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. బేటీ బచావో బేటీ పడావో పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాఆరు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి, సిర్గాపూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రావు, నారాయణఖేడ్ ఐసిడిస్ ప్రాజెక్టు సీడిపిలో సుజాత, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ కె ప్రియాంక, చౌల్డ్ హెల్ప్‌లైన్ ఆర్డినేటర్ యాదగిరి, కళాశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


సిర్గాపూర్ గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

### గుమ్మడిదల మున్సిపాలిటీలో
## గజిబిజిగా ఓటర్ జాబితా

.. నివాసాలు మారి ఆరేళ్లు గడుస్తున్నా మారని ఓటర్ లిస్ట్
...అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన పరిస్థితి

గుమ్మడిదల, జనవరి 25, ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీలో ఓటర్ జాబితా వ్యవస్థ పూర్తిగా గందరగోళంగా మారింది. నివాసాలు మారి ఐదు, ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఓటర్ జాబితాలో మార్పులు జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కు విషయంలో ఇలా అలసత్వం ప్రదర్శించడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీపరిధిలో అనేక మంది ఓటర్లు ఒక వార్డులో నివసిస్తూ ఉండగా, వారి పేర్లు మరో వార్డులో నమోదై ఉండటం సాధారణంగా మారింది. కొందరు గతంలో నివసించిన చిరునామాల్లో ఇప్పటికీ ఓటర్లుగా కొనసాగుతుండగా, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటివద్ద వారి పేర్లు లేవు. అంతేకాకుండా, కొన్ని ఇళ్లలో ఇక లేని వ్యక్తుల పేర్లు ఓటర్ జాబితాలో దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు, సవరణ శిబిరాలు నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్న ప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పులు కనిపించడం లేదని ప్రజలు అంటు న్నారు. ఓటర్ జాబితా సవరణ కోసం దరఖాస్తులు ఇచ్చినా స్పందన లేకపోవడం, అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం వల్ల ప్రజలు విసుగు చెందుతు న్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈ గందరగోళం తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి వస్తే ప్రజాస్వామ్య విలువలకు భంగం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, ఇంటింటి సర్వే నిర్వహించి, తప్పులు సరిదిద్దాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఓటర్ జాబితాలోని ఈ గజిబిజి గుమ్మడిదల మున్సిపాలిటీలో పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.




## ఏడుపాయల్లో భక్తుల సందడి...

పాపన్నపేట, జనవరి 25, ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆదివారం భక్తులతో కిక్కిరిసింది , సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఏడుపాయలకు చేరుకున్నారు, దీంతో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఇందులో భాగంగా వేదపండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



## మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లలో మా జోక్యం లేదు

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లలో తమ ప్రభుత్వ జోక్యం లేదని, పారదర్శకంగా అధికారులు మున్సిపల్ వార్డులకు రిజర్వేషన్లు కేటాయించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం రోజున పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అలా చేసిందని, ప్రస్తుత మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లలో తమ ప్రమేయం లేదన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి కి 20 మంది కౌన్సిలర్ల గెలుపుకు ప్రజలు సహకరించాలని కోరారు. గత గ్రామ పంచాయతీ, ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానికి సంధిందించి హుస్నాబాద్ లో 6 ఎకరాల స్థలం కేటాయిస్తున్నామని, దానికి ఏపి సిఎం చంద్రబాబు కూడా హామీ ఇచ్చారన్నారు. జిల్లాల పునర్విభజనకు సంబంధించి సిఎం సాంకేతిక కమిటీ వేస్తున్నామని చెప్పిన తర్వాతే హుస్నాబాద్ ను కరీంనగర్ జిల్లాలో కలుపుతామని మాట్లాడామని, హుస్నాబాద్ ను బలవంతంగా సిద్దిపేటలో కలిపితే అప్పటి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రేక్షక పాత్ర వహించారని మండిపడ్డారు. అప్పటి సీఎం కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇంట్లో వచ్చి ఉండే వాడని, అయిన హుస్నాబాద్ అభివృద్ధికి ఆయన చేసిందేమి లేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 20 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ బాకీ కార్డు అని తిరుగుతున్న బిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాల్లో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.



## క్రీడాకారులకు కిట్లు, టీ షర్టుల పంపిణీ



క్రికెట్ క్రీడాకారులకు కిట్లు, టీ షర్టులను అందచేస్తున్న దృశ్యం

**మనూర్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయికోడ్ తాండ బిఎన్ఎస్ బంజారా వారియర్స్ క్రికెట్ జట్టు క్రీడాకారులకు గ్రామ మాజీ సర్పంచ్ రేవప్ప తనయుడు బిరదర్ నాగేష్ క్రికెట్ కట్లు, టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, అందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.

## న్యాల్‌కల్‌లో జాతీయ ఓట్ల దినోత్సవ ర్యాలీ



న్యాల్‌కల్‌లో జాతీయ ఓట్ల దినోత్సవం ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆదివారం 16వ జాతీయ ఓట్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు ర్యాలీ నిర్వహించారు. ఓట్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్‌లో ప్రతిభ కనబర్చిన 10 మంది బిఎల్‌ఓలకు ప్రశంసా పత్రం, అవార్డులను అందచేశారు. మండలంలో మొదటి స్థానంలో నిలిచిన అత్నూర్ పంచాయితీ కార్యదర్శి సరిన్‌రాజ్‌కు డిప్యూటీ తహసీల్దార్ శాలువాతోసత్కరించిప్రశంసా పత్రం అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఐకెపికార్యాలయాలసిబ్బంది, బిఎల్‌ఓలు, బిఎల్‌లో సూపర్‌వైజర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు చైతన్య జాతా




**పుల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలో ఆదివారం జాతీయ ఓటర్లదినోత్సవాన్ని పుల్‌కల్, చౌటకూరు మండలాల తహసీల్దార్‌లు కృష్ణ, నామాల కిష్టయ్య, గిర్దవార్ ప్రమోద్ కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌లు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందచేస్తామన్నారు. ఓటు హక్కు-మన హక్కుఅనే నినాదాలతోగ్రామ వీధుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పార్కల రాంరెడ్డి, ఎన్‌సిసి మాస్టర్ భాస్కర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**న్యాల్‌కల్, జనవరి25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, గ్రామంలోని ప్రధానవీధులనుఆదివారం పరిశుభ్రం చేయించారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను జేసిబి సహకారంతో పారిశుద్యం పనులు నిర్వహించేలా గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రవీణ్ తగు చర్యలు తీసుకున్నారు.

## బోర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామంలోని బుడగజంగం కాలనీలో, కొనింటి రవి వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు ప్రారంభించారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారణకు బోర్లకు మోటారు బిగించి నీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, గ్రామ సర్పంచ్ వినోద బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, ఉప సర్పంచ్ మమత అనిల్ పటేల్, మాలిపటేల్ సంతోష్ కుమార్, నాగేశ్వర్ సజ్జన్, మాలిపటేల్, ఎజాజ్ బాబా, మాలిపటేల్ శ్రీనివాస్, తమ్మలి విజయ్, ప్రకాష్ సింగ్‌కుమార్, మహమ్మద్ అజరు, గోపాల్, లక్ష్మీకాంత్, ఉమేష్, ఠాగూర్ సంజు, గాజుల కృష్ణ, జావిద్, బూమ్ బూమ్, సద్దాం, సోషల్ మీడియా పింటు, దిగంబరర్ పాల్గొన్నారు.

# రామయంపేటలో ఘనంగా చిత్తారమ్మ జాతర

**దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, పలువురు నేతలు...**

**రామాయంపేట, జనవరి 25, ప్రభాతవార్త :** రామయంపేట పట్టణంలో శ్రీ చిత్తారమ్మ దేవాలయ 14వ వార్షికోత్సవ (జాతర) వేడుకలు భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా ఆదివారంనాడు నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాలను ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన పూజారి జొన్నోజు నాగరాజు చార్యులతో పాటు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం ఘనంగా సాగి, ఆలయ ప్రాంగణం భక్తి మయంగా మారింది. కళ్యాణం అనంతరం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కు తీర్చుకున్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు..**

శ్రీ చిత్తారమ్మ జాతరలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదివారం నాడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ చిత్తరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూచిత్తారమ్మ దయతో ప్రజలందరూ బాగుండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లుఎమ్మెల్యేరోహిత్‌రావ్ తెలిపారు. ఆలయకమిటీ నిర్వాహకులు, రామయంపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమ్మవారినిదర్శించుకున్న**
**మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి...**



చిత్తారమ్మ జాతర ఉత్సవాలకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిలు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి కృపా కటాక్షాలతో ఈ ప్రాంతప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలనిఅమ్మవారిని ప్రార్థించా మన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, పుట్టి యాదగిరి, మద్దెల రమేష్, చింతల రాములు, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్యనమస్కారాలు చేస్తున్న దృశ్యం

## రథసప్తమి నాడు సూర్యనమస్కారాలు

**రామాయంపేట, జనవరి 25, ప్రభాతవార్త :**

రామాయంపేటలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుని రథం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు పయనం ప్రారంభించే రోజు రథసప్తమి. దక్షిణాయనంలో మందగతిలో పయనించే భాస్కరుడు ఉత్తరాయణ ప్రారంభం నుంచి క్రమక్రమంగా తీక్షణమైన కిరణాలతో ప్రకాశిస్తాడు. కావున ఈరోజునసూర్యనమస్కారాలుచేయడంవలన ఆరోగ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆధ్యాత్మిక బలం చేకూరుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సూర్యనమస్కారాలు ప్రతిరోజూ చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, పుట్టి శ్రీనివాస్, మధునాల స్వామి, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



పెద్దశంకరంపేట..మండల కేంద్రానికి చెందిన మంగళి వెంకటేశం అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆదివారం 1984కు చెందిన ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు బాల్యమిత్రుడి కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్, మల్లేషం, సుభాష్, గజవాడనర్సింలు, చంద్రబాబు, కిష్టయ్య, గంగారాంసింగ్, మధు, గోపాల్ గౌడ్, సత్యనారాయణగౌడ్, సంగమేశ్వర్, శ్రీనివాస్, కేశయ్య, మనోహర్, వినోద్, వేణుగోపాలాచారి, రమేష్, శివకుమార్ తదితరులున్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



పెద్దశంకరంపేట. రథసప్తమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లాశారీరక్ ప్రముక్ భోలమనోజ్ కుమార్‌రథసప్తమి గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. విద్యార్థులు, పెద్దలు సామూహికంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి. సీతారామారావు. రవివర్మ, మధు సతీష్ గౌడ్, శ్రీనివాస . అధిక సంఖ్యలో స్వయం సేవకులు విద్యార్థులు పాల్గొన్నారు.



గుమ్మడిదల అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడిన దృశ్యం

## మానవహారం - విద్యార్థులతో ర్యాలీ

**గుమ్మడిదల జనవరి 25 ప్రభాతవార్త**

గుమ్మడిదల మండలంలో 16వ జాతీయ ఓటర్ డే సందర్భంగా మండల తహసిల్దార్ పరమేశం ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా మానవహారం శత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు పాఠశాలలు, ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, అధికారులు పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ర్యాలీ గుమ్మడిదల మండల కేంద్రంలోని ముఖ్య వీధుల గుండా సాగుతూ ప్రజలను ఆకట్టుకుంది. "ఓటు హక్కు మన హక్కు", "ప్రజాస్వామ్యానికి ఓటే బలం", "ప్రతి ఓటు విలువైనది" వంటినినాదాలతోవిద్యార్థులుప్రజాస్వామ్యవిలువలను చాటిచెప్పారు. అనంతరంఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు చేతులు కలిపి ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ కట్టుబాటును ప్రకటించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పరమేశం మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతిపౌరుడుతన ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటువేయడంద్వారా ప్రజలు తమ భవిష్యత్తును, దేశ అభివృద్ధిని నిర్ణయిస్తారని తెలిపారు. ముఖ్యంగా యువతఓటర్‌జాబితాలో తమపేర్లు నమోదు చేసుకొని, ఎన్నికల్లోచురుకుగాపాల్గొనాలనిసూచించారు. అలాగే, అర్హులైన ప్రతిఒక్కరు ఓటర్ ఐడీ పొందాలని, నకిలీ సమాచారం లేదా నిర్లక్ష్యంవల్ల ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే బాధ్యత ప్రతి పౌరుడిపైనే ఉందని, అది ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన అడవి ఆజయ్ అనే యువకుడికి తాసిల్దార్ పరమేశం శాలువాతో సన్మానించారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్, ఆర్ ఐ పవన్, మండల స్థాయి అధికారులు, విద్యాసంస్థలఅధ్యాపకులు, సిబ్బంది, ఆశవర్కర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయఓటర్ డే సందర్భంగా నిర్వహించిన ఈ మానవహారం, శత ర్యాలీ ప్రజల్లో ఓటు హక్కుపై కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు

## పాము కాటుకు పాడి గేద మృతి



**కోహెడ, జనవరి25, ప్రభాతవార్త :**

మండలపరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికిచెందినచిగురు సంజీవరెడ్డికి చెందిన పాడి గేద పాము కాటుకు మృతి చెందింది. పాడి గేద విలువ రూ.1లక్ష వరకు ఉంటుందని బాధితులుతెలిపారు. బాధితరైతునుప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ నాయకుడు, సర్పంచ్‌లు కోరారు.

## అసిస్టెంట్ కుక్‌పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, జనవరి 25, ప్రభాతవార్త :**

కొమురవెల్లి మండలంలోని రాజీవ్ రహదారి పక్కన కొమురవెల్లి కమాన్ సమీపంలోని కేజీవీబీ ధూళ్‌మిట్ట పాఠశాలలో అసిస్టెంట్ కుక్‌గాపని చేయుటకుఅర్హులైన మహిళాఅభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుమండల విద్యాధికారి మీరంజ నేయులు, స్పెషల్ ఆఫీసర్ ఏ.శివరంజని ఆదివారం తెలిపారు. ఈనెల 26నుంచి 28 వరకు దరఖాస్తులను పాఠశాలలో సమర్పించాలని వారు సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం



పిటి వెంకటపూర్ పాలకవర్గన్ని బిఆర్ఎస్‌లోకి అహ్వానిస్తున్న హరీష్‌రావు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**కొండపాక, జనవరి 25, ప్రభాతవార్త**

రెండు సంవత్సరాల కాలంపాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందింది కేవలం మాజీ సిఎం కెసిఆర్ హయంలోనే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని పిటి వెంకటపూర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ దబ్బెట భాస్కర్‌తోపాటు అయన పాలకవర్గం సభ్యులు హైదరాబాద్‌లో అయన సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు..

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వార్డు సభ్యులు సుంకొజు వెంకటచారి, పెరిక కిషన్, కడవెరుగు బాల్‌రాజు, శ్రీకాంత్, బుర్రి రాములు, బుర్రి రమెష్ లు గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డ అధ్వర్యంలో బిఅర్ఎస్‌లో చేరారు. అనంతరం అయన మాట్లాడుతూ కెసిఅర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న అభివృద్దిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయపన చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణరాజు, మాజీ సర్పంచ్ స్వామి, నాయకులు కిష్టయ్య, వెంకట్‌గౌడ్, బుర్రి కిషన్, రాజు, దబ్బెట సాయిలు, పెరిక చంద్రయ్య, దార గణేష్, దార కనకయ్య, బిఅర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి




. మాట్లాడుతున్న హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి

**హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి**

హుస్నాబాద్ రూరల్, జనవరి 24, ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి అన్నారు. ఆదివారం రోజున 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్‌లో ఆర్డీవో రామ్మూర్తి, ఎసిపి సదానందం, అధికారులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వయోజనులకు ఓటర్ కార్డులను పంపిణీ చేశారు. ఎన్నికల్లో స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు.

## అభివృద్ధి పనులకుఎమ్మెల్యే భూమి పూజ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**బెజ్జంకి, జనవరి 25, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రేగులపల్లిలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో ప్రహరి గోడ, డ్రైనేజీ నిర్మాణాలకు, సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టక్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, సర్పంచ్ జంగిలి లక్ష్మీ తిరుపతి, ఉపసర్పంచ్ త్రిశూల్, మండల యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, జిల లింగం, వార్డు సభ్యులు బోనగిరి ప్రసాద్, జంగిలి సంపత్, తిరుపతి, శ్రీధర్, లింగారావు, కుంభం శ్రీకాంత్, లింగారెడ్డి, భూమిరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీను, మాతంగి రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవన నిర్మాణానికి శ్రీకారం

**-భూమి పూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో నూతన పంచాయితీ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ఉప సర్పంచ్ జైరాజ్, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన గంగాపూర్ సర్పంచ్



**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిదిలోని గంగాపూర్ గ్రామ సర్పంచ్ షాహీదా బేగం, ఉప సర్పంచ్ సుజాత, వార్డు సభ్యులు మొగులమ్మ, నాగలక్ష్మి, మలన్‌బీ, గొల్ల యాదయ్య, బాబుమియా, సంజీవ్‌కుమార్, పాషా, గోరేమియా షకీల్, బస్వరాజ్, కష్టప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పార్లీ ఖండువాలు కప్పి కారెక్కించుకున్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, కేతకి సంగమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశం గుప్తా, నరసింహాగౌడ్, తుమ్మనపల్లి సర్పంచ్ సోహిల్, మాజీ సర్పంచ్‌లు బస్వరాజ్ పాటిల్, ప్రభు పాటిల్, నాయకులు సత్యం ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్, ఉమేష్ పాటిల్, నజీమ్ పటేల్, మస్తాన్, ధనరాజ్, సామెల్, బక్కప్ప, నర్సింలు, గొల్ల అంజయ్య, బీరప్ప, రమేష్, మోసిన్, గోపాల్, సురప్ప, బాబురావు, భీమ్‌రావు తదతరులు పాల్గొన్నారు.

## లియాఫీ ఆధ్వర్యంలో ఏజెంట్స్ ప్రొటెక్షన్ డే



**జహీరాబాద్, జనవరి25, ప్రభాతవార్త:** లియాఫీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో జీవిత భీమా కార్యాలయంలో ఏజంట్స్ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ దినోత్సవ వేడుకలను ఎల్ఐసి ఏజంట్లు ఆదివారం జహీరాబాద్ బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులు ఈడ్గి విఠల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏజంట్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విఠల్‌గౌడ్ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజంట్లు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను 1964 నుంచి లియాఫీ పరిష్కరిస్తున్న తీరుపై వివరించారు. ఏజంట్లకు కావాల్సిన అన్ని రకాల హక్కులను లియాఫీ సమకూరుస్తూ వస్తోందన్నారు. కార్యక్రమంలో లియాఫీ ట్రెజరర్ పోలీస్ ప్రవీణ్‌పాటిల్, నాయకులు యస్ నాగన్న, కె రాములు, జి గుండప్ప, వడ్ల ప్రభు, కెకె రెడ్డి, ఎస్ శ్రీనివాస్, ఉమా మహేశ్వర్‌రావు, సిహెచ్ బాబుజీ, పిప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, సంతోష్‌కుమార్‌శ్యామయ్య, ఏజంట్లు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం

**జహీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

జాతీయ ప్రధాన ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో ఆదివారం రెవిన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరరకు ర్యాలీ నిర్వహించారు. ఓటర్స్ డే ర్యాలీలో ఆర్‌డిఓ దేవుజ నాయక్, మున్సిపల్ కమిషనర్ జైత్రామ్, తహసీల్దార్ పి దశరథ్, ఎస్ఐ కె వినయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.